గ్లోబల్ హాస్పిటల్స్ - ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక
కథల పోటీలో ప్రోత్సాహక బహుమతి పొందిన శృంగార కథ

*"We had the experience, but missed the meaning. And apparocah to the meaning, restores the experience in a different."*

-T.S. ELIOT.

# సరసోపకారం

సి.సూర్యనారాయణ శాస్త్రి

చివరికి ఆయన ఫోను పొద్దున్నా చెయ్యలేదు, రాత్రీ చెయ్యలేదు. రాత్రి పదిగంటలు దాటంగానే, ఇక ఫోను రాదని నిశ్చయమైపోయింది. ఆయన మీద పిచ్చి కోపంతో, చడామడా మనస్సులో తిట్టుకొన్నా బాగుండేది. లేదా మొహం దిండులో దూర్చుకొని, దిండు తడిసి పోయేలా ఏడ్చినా బాగుండేది. అలాకాకుండా ఆవరించిన ఏదో అశాంతి .. అసంతృప్తి.



ఇంత డల్‌గా నా పుట్టినరోజు ఎప్పుడూ జరగలేదు.

హైదరాబాద్‌లో అత్తకూతురి పెళ్ళి. విశాఖపట్నంలో తమ్ముడి సెమిస్టరు పరీక్షలు. అమ్మా నాన్న హైదరాబాద్ వెళ్ళడం- తమ్ముడి గురించి విజయవాడ నుంచి నేను పిల్లాడితో రావడం- ఆయన రావడానికి సెలవు దొరకకపోవడం ... ఫలితంగా పెళ్ళయ్యిన తరువాత మొదటిసారి, ఆయనకి దూరంగా నా పుట్టినరోజు జరుపుకోవల్సి వచ్చింది. నేను బాధపడటమే గాని, ఆయనకి అలాంటి భావాలేమీ ఉన్నట్టుగా అనిపించడం లేదు.

ఠంచనుగా, పొద్దున ఏడుగంటలకల్లా ఫోను చేసి, రాపురో శుభాకాంక్షలు చెబుతా, రాత్రి తొమ్మిది గంటలకల్లా, నేను నీకు ఏ బహుమతి కొన్నానో చెబుతా, అంటూ ఇంట్లోనూ, ట్రెయిన్ ఎక్కేముందు ఆయన చిలక పలుకులు, రాపురో అంటే రాణీ పుట్టిన రోజు.

చివరకు ఎంత పని చేసారు?

నా అభిమాన దైవం ఆంజనేయస్వామి. నా పుట్టిన రోజున స్వామి గుడికి వెళ్ళడం ఆనవాయితి, పెళ్ళికాక పూర్వం పూర్ణా మార్కెట్ దగ్గిర స్వామిగుడికి వెళుతూ ఉండేదాన్ని. ఈ రోజు ఫోను, ఆయన చెప్పిన



సమయానికి రాకపోయినా, ఎప్పుడైనా వస్తుందన్న ఆశతో గుడికి కూడా వెళ్ళలేదు. ఈ అంశం కూడా నన్ను బాధిస్తోంది. క్రితం ఏడాది పుట్టిన రోజున, పొద్దున్నే మమ్మల్ని మచిలీపట్నానికి తీసుకెళ్ళారు. అక్కడ పరాసుపేటలోని, సువర్చలాంజనేయస్వామి దర్శనం చేయించి, మంగినపూడి బీచ్‌కి తీసుకెళ్ళారు. అక్కడ కెరటాలతోనూ, ఆయనతోనూ పిల్లాడితోనూ ఆడుకున్నాను. మధ్యాహ్నం సినిమా చూసి, విజయవాడ వచ్చేసాము. రాత్రి పదిన్నర గంటలకి ఇక ఆఖరి ఘట్టం...

నా పుట్టిన రోజు మార్పు ఉండనివి రెండే రెండు అంశాలు. ఆంజనేయస్వామి గుడికెళ్ళడం ... రాత్రి పదిన్నర గంటలకి ఆ ఆఖరి ఘట్టం.

పుట్టిన రోజు పాపాయి బట్టలు వేసుకోదని, ఎప్పుడూ, ఆ ఘట్టంలో నన్ను బట్టలు వేసుకోనిచ్చేవారు కాదు ఆయన.

ఇప్పుడు రాత్రి పదిన్నర గంటలు. క్రితం ఏడాది ఈ రాత్రి ఆయనతో ఎంతో సుఖం అనుభవించా.

ఎందుకు చేసారిలా? మనుష్యులు దూరంగా ఉంటే అంతేనా?

పెద్దక్క విశాఖపట్నం వచ్చినప్పుడు, ప్రతీ రాత్రి బావ దగ్గర నుంచి ఫోను వచ్చేది. కనీసం పదినిముషాలైనా మాట్లాడేవాడు. మాట్లాడుతున్నంత సేపు, అక్క బుగ్గలు రాగరంజితాలయ్యేవి. ఈయన, ఈసారి కూడా వచ్చి నాలుగు రోజులయినా అంతే సంగతులు.

అక్కా, బావ విశాఖ వచ్చినప్పుడు ఇంటిలో ఇద్దరూ గంటల సేపు మాట్లాడుకొనేవారు. మధ్య, మధ్యలో అక్క నవ్వులు వినబడేవి. ఈయనతో ఎప్పుడూ నేను మాట్లాడటమే తప్పించి, ఆయన నోటి నుంచి ఊడిపడే మాటలు తక్కువ. నాకు విసుగు కూడా వచ్చేది.

ఎంతైనా అక్క అదృష్టవంతురాలు! నా పెళ్ళి అయిన తర్వాత, విశాఖలో మేము కలుసుకొన్నప్పుడు, వాళ్ళ సెకెండ్ షోలకి వెళ్ళినప్పుడు, సినిమాహాలులో వాళ్ళ శృంగార చేష్టలూ, హైదరాబాద్ నుంచి విశాఖ వచ్చేటప్పుడు, బావ తనూ, ట్రెయిన్‌లో ఎంజాయ్ చేసిన మధుర సరసకృత్యాలు, నాకు సవివరంగా చెప్పేది. తన ఉద్దేశం నేను కూడా వాటి నుంచి నేర్చుకొని మా ఆయనతో ఆనందిస్తానని.

ఇవన్నీ మా ఆయనతో నే చెప్పినప్పుడు ...

"లలితా! బహిరంగ ప్రదేశాల్లో అలా అసభ్యంగా ప్రవర్తించకూడదు. శృంగారం మనుష్యులని దిగజార్చకూడదు. మనసుల్ని అప్‌గ్రేడ్ చెయ్యాలి" అని అన్నారు.

ఏది సభ్యత, ఏది అసభ్యత ఏది మంచి, ఏది చెడూ ఈ అంశాలన్నీ తత్వవేత్తలూ, మేధావులూ, శతాబ్దాలుగా చర్చిస్తున్న విషయాలు. నాలాంటి పిట్టబుర్ర వీటిని గ్రహించలేదు. ఏదో నేను మిస్ అవుతున్నానని మటుకు అనిపిస్తోంది.

ఈ రోజు కొత్త చీర ఎలానూ లేదు. ఒక మాదిరి బట్టలు కూడా వేసుకోలేదు. తలలో పూలు పెట్టుకోలేదు.. శరీరానికి సరసమే లేదు.

ఎంత ప్రయత్నించినా నిద్ర పట్టడం లేదు.

పక్కన పిల్లాడు నాన్నా నాన్నా అని కలవరిస్తున్నాడు.

ఆ రోజుకి మొదటిసారి, ఒకేసారి కోపం అదీ వాడి మీద వచ్చింది.

పట్టక పట్టక పట్టిన నిద్రలో పీడకల కూడా ...

***

మరుసటిరోజు శనివారం. తమ్ముడి పరీక్షలు నిన్నటితో అయిపోయాయి. అందుకే వాడు, వాడి స్నేహితులందరూ కలిసి అరకు వెళుతున్నారు. పిల్లాడిని కూడా తీసుకువెళ్లడానికి తమ్ముడు మరీ మరీ

అడిగాడు. ఒప్పుకొన్నా, పొద్దున్నే వాళ్ళు బయలుదేరి వెళ్ళిపోయారు. రేపు ఆదివారం, అమ్మా నాన్న వచ్చేస్తారు. మధ్యాహ్నం విజయవాడకి తిరుగు ప్రయాణం.

ఇంటిలో ఒంటరిగా మిగిలిపోవడంతో, నిన్నటి రోజు భూతం నన్ను మళ్ళీ వేధించసాగింది. ఆంజనేయస్వామి గుడికెళ్ళి, గుడిలో కాసేపు ప్రశాంతంగా కూర్చుని, బయటకు వచ్చి, ఆటో కోసం చూస్తున్నా, ఇంతలో హాయ్ లల్లీ అన్న సుపరిచిత స్వరం వినబడింది. లల్లీ అని పిలిచేవాళ్ళు నలుగురే. అమ్మా, నాన్న, అక్క ... శరత్. అడుగో శరత్: నా వైపు గబగబా నడిచి వస్తున్నాడు. అతన్ని చూసి ఆరేళ్ళు అవుతోంది.

అదే లల్లీ! అదే లల్లీ వుమన్! అదే అందం: నిన్ను చూసి నాకు సంతోషం కలిగింది. బైదిబై నీ వైవాహిక జీవితం ఎలా ఉంది? మీ ఆయన బాగా చూసుకుంటున్నాడా? ఇలా సాగిన ప్రశ్నల వర్షం, సంభాషణా కొనసాగి, చివరికి నా వివరాలన్నీ రాబట్టాడు. ఇవాళ, నే ఒంటరినన్న సంగతి కూడా తెలిసిపోయింది. అతని పెళ్ళి సంగతులు, వ్యవహారాలు నాకు తెలిసాయి.

అతని మాటల ధోరణి శైలీ మారలేదు. అనర్గళంగా, చాకచక్యంగా, మాట్లాడే వాళ్ళల్లో అతనొకడు.

శరత్ నాకు షేక్‌హాండ్ ఇస్తూ అన్నాడు "మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ఎస్టర్ డే! ఒక రోజు ఆలస్యమైనా పుట్టినరోజు శుభాకాంక్షలు స్వీకరించు. అయినా అదేమిటి నిన్న గుడికి వెళ్ళకుండా ఈ రోజు వచ్చావు?"

అదే నా పుట్టిన రోజు ఎప్పుడన్నదీ నీకు ఇంకా గుర్తుందా? ఎలా మర్చిపోగలను? నా ప్రేమ ఇంకా అలానే ఉంది. ఈ మధ్యాహ్నం అంతా నాకు ఆఫీసులో ముఖ్యమైన పని ఉంది. సాయంకాలం సినిమాకి వెళదాం కాదనవద్దు అంటూ నా రెండు చేతులు పట్టుకొని నా ముఖంలోకి అదోలా చూసాడు. వద్దు అని అందామనుకుంటున్నే ఒప్పుకొన్నా.

జగదాంబ జంక్షన్‌లో సాయంకాలం ఆరుగంటలకి కలుద్దాము. ముందే చెబుతున్నా ఆ రోజు కన్నా కస్త ఎడ్వాన్స్ పనులు .. అని చెప్పి నన్ను ఆటోలో ఎక్కించాడు. వాళ్ళావిడ డెలివరీకని పుట్టింటికెళ్ళింది.

అతను చెప్పిన 'ఆ రోజు' నాకింకా గుర్తింది. ఇప్పటికీ అది తియ్యని జ్ఞాపకం. శరత్ నా క్లాస్‌మేట్. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో మా పరిచయం ప్రేమగా మారింది. మేము మా

**నా** పేరు డి.సూర్యనారాయణ శాస్త్రి. పుట్టింది కృష్ణా జిల్లా పామర్రు అయినా జీవితంలో ఎక్కువ భాగం గడిపింది, గడుపుతున్నదీ విశాఖపట్నంలో. బి.టెక్ (మెకానికల్) చేసిన నేను విశాఖ ఉక్కు కర్మాగారంలో డిప్యూటి జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నాను.



కవితలు ఎప్పటినుంచో రాస్తున్నా, కథల జోలికి సీరియస్‌గా వెళ్లింది ఈ సంవత్సరంలోనే. రావి శ్రీకృష్ణమూర్తి స్మారక కథల పోటీ (2003)లో 'అస్తిత్వం' అన్న నా కథకి ద్వితీయ బహుమతి లభించింది. బుచ్చిబాబు, కొడవగంటి కుటుంబరావు, రంగనాయకమ్మ, బీనాదేవి గార్ల రచనలంటే ఇష్టం. సమాజాన్ని, సామాజిక విలువల్ని ప్రతిబింబింప చేయడం కన్నా, సమాజానికి ప్రయోజనకరమైన కొత్త విలువల్ని నా రచనల్లో సృష్టించాలని, తెలుగు సాహిత్య పురోభివృద్ధికి, చేతనైనంత సహాయం చెయ్యాలని నా ఆశయం.

ప్రేమ వ్యవహారం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడేవాళ్ళం. నిర్ణీత ప్రదేశాల్లో అదే కాలేజీ సమయాల్లో, ఎప్పుడో ఒకప్పుడు మాట్లాడుకొనేవాళ్ళం. అవుతే మాటలు వరకే పరిమితం. ఆ ఏడాది వచ్చిన నా పుట్టినరోజున, అతడు ఒక గులాబీ అరచేతిలో పెట్టి తన అరచేతితో నొక్కి శుభాకాంక్షలు చెప్పాడు. తను ఆ రోజున ఇచ్చిన బహుమతి నాకు చాలా నచ్చింది. రెండు ఎలుగుబంట్లు వీపుల మీద పరస్పరం చేతులు వేసుకొని మూతులు తాకించుకొంటున్నాయి. అతని పుట్టిన రోజు వారం రోజుల మునుపే అతను చెప్పాడు, ఏమీ కొనవద్దని, తనకు కావల్సినది ఆ రోజు తనే అడుగుతాడని- ఏమి అడుగుతాడో అన్న ఉత్కంఠ ఆ వారం రోజులు. తనతో సినిమాకి రమ్మన్నాడు. ఇంట్లో శారద అనే స్నేహితురాలితో సినిమా అని చెప్పి వెళ్ళా. ఆ సినిమాలోనే మేము మాటల నుంచి చేష్టల వరకు వెళ్ళిన ఒకే సంఘటన. అది కూడా చేతులతో చేతులు, పాదాలతో పాదాలని నొక్కుతూ, రాసుకుంటూ... అంతవరకే. అయినా ఆ అనుభవమే మాకు మరపురానిదిగా మారింది. మధ్యాహ్నం కాసేపు పడుకొందామనుకొన్నా నిద్ర పట్టలేదు. ఆ సాయంకాలపు సినిమా అనుభవం, అక్కా బావ స్టైల్‌లో కావాలని ఒకవైపు .. ఏదో తప్పు చేస్తున్నామన్న భావన మరోవైపు. పోనీ ఏదో కారణం చెప్పి మానేద్దామా, వద్దా అన్న ఆలోచనలు. ఇంతలో మూడు గంటలకి ఫోన్ మోగింది ఆశ్చర్యం! ఆయన దగ్గర నుంచి.

"లలితా! నిన్న మార్కెట్‌లో దివాకర్ కనబడ్డాడు. అతనికి అప్పుడు తెలిసింది. నేను ఫోర్స్‌డ్ బ్యాచిలర్‌నని నీకు తెలుసుగా. అతను నాకు పెళ్ళి ముందు ఎంత క్లోజో. ఈ రోజు పాత జ్ఞాపకాలకి గుర్తుగా, సాటర్ డే నైట్ ఫీవర్ అంటూ డ్రింక్స్ ప్రోగ్రాం పెట్టాకొందామా అని ఫోన్ చేసాడు. అరగంట తర్వాత ఫోన్ చేస్తానని చెప్పా. నీ అనుమతి కోసం ఫోను చేసా. తెలుసుగా మన మొదటిరాత్రి ఆ విషయమై నా కమిట్‌మెంట్. ఏమంటావు డార్లింగ్?

దివాకర్ గురించే అవుతే మీరు తీసుకోవద్దు. మీకు కూడా మనసైతేనే నా అనుమతి.

అర్థమైంది. ఆదివారం స్టేషన్‌లో కలుద్దాం. బై అంటూ ఫోన్ పెట్టేసారు.

నిన్నటి రోజు ప్రస్తావన అసలు ఆయన తేలేదు.

మొదటి రాత్రి .. మాటల సందర్భంలో ఆయన తనకి ఉన్న ఒకే చెడ్డ అలవాటు డ్రింక్స్ తీసుకోవడమని చెప్పారు. నెలకో శనివారం సాటర్ డే నైట్ ఫీవర్ అన్న పేరు మీద డ్రింక్స్ సేవిస్తామని చెప్పినప్పుడు, అందరి స్త్రీలలాగానే నేను ఫీలయ్యాను. ఆ విషయమై నేను మాట్లాడలేదు. పొద్దున కొంగుకి ఏమి కట్టారో చూద్దామని ముడి విప్పేసరికి, అందులో ఓ కాగితం ఉంది. "నీ మొహంలో భావాలు చదవగలిగా. అందుకే ఇక మీదట నీ అనుమతి లేనిదే డ్రింక్స్ తీసుకోను" అని వ్రాసి ఉంది. ఇదేమిటండి అని నే ఆశ్చర్యపోతే "నా కిష్టమైన చెడ్డ అలవాటని. నీ అనుమతితో ముడిపెట్టా. ఇంతకన్నా విలువైనదేమిటి? ఇంత వైవిధ్యంగా ఏ మొగుడూ కట్టి ఉండడు" అని అన్నారు. నా బాధల్లా, అమ్మతో, పెళ్ళికొచ్చిన బంధువులతో, ఏమిటి కట్టారే మీ ఆయన అని అడిగితే ఏం చెప్పాలి అని.

ఆయన నిజంగానే ఆ అలవాటు ఒదులుకున్నారు. వాళ్ళ కంపెనీ గెట్‌టుగెదర్‌లప్పుడు కూడా ఆయన బొత్తిగా టచ్ చేసేవారు కాదు. ఈ ఆరేళ్ళలో అనుమతి ఇస్తావా అంటూ కూడా ఎప్పుడూ అడగలేదు. ఇలా ఇప్పుడు ఫోన్ చేసి అడగటం నాకెంతో గొప్పగా అనిపించింది. నా పట్ల గౌరవం చూపెట్టినట్టు అనుకొన్నా.

దివాకర్ వాళ్ళ కంపెనీకి రిజైన్ చేసి వేరే కంపెనీలో 4 ఏళ్ళ క్రితం చేరాడు. వాళ్ళు కూడా చాలాకాలం తర్వాత కలుసుకొన్నారు. నాకు తెలుసు ఆయన దివాకర్ గురించే అనుమతి అడిగాడు. ఆయనకి మనసై కాదు. నా షరతు మన్నించి ఆయన డ్రింక్స్‌కి ఒప్పుకోరు. పాపం షరతు పెట్టకుండా ఒప్పుకుంటే బాగుండేది. ఈ సంఘటన నన్ను మరింత డోలాయమానం చేసింది. సినిమాకి రెడీ అవుతన్నా ఇంకా డైలమానే. శుభ్రంగా స్నానం చేసి, పౌడరు అద్దుకొని, మంచి చీరకట్టుకొని, సెంట్ కూడా వేసుకొని తయారయ్యాను. సినిమా హాలు దగ్గర పూలు కొనుక్కొందామనుకొన్నా. ఆటోలో వెళుతూంటే టు బీ ఆర్ నాట్. టు బీ అంటూ హామ్లెట్ పక్కన కూర్చున్నాడు. సందిగ్ధంలో ఉన్నాను బుర్ర వేడెక్కింది.

జగదాంబ జంక్షన్‌లో నన్ను చూడగానే శరత్ మొహం వెలిగిపోయింది. అతని దగ్గరకు వెళ్ళి "సారీ శరత్! పిల్లాడు దారిలో అమ్మా అని తెగ ఏడ్చాడట. తమ్ముడు, వాడూ ఎస్.కోటలో దిగి బస్ ఎక్కి ఇంటికి వచ్చేసారు. సినిమాకి కుదరదు. నేను ఇంటికి వెళతాను" అని చెప్పా అతని ముఖకవళికల గురించి ఎవరైనా ఊహించగలరు. అతన్ని నిరాశ పర్చినందుకు నేనెంతో బాధ పడ్డాను.

ఆటోలో ఎక్కి వెళుతూండగా, ఓ మూర జాజిపూల చెండు కొని నా చేతిలో పెట్టాడు. తన అరచేతితో ఆ చెండుని నొక్క బోతూంటే, నా చెయ్యి వెనక్కి తీసుకొన్నా. అతను "ఆల్ ద బెస్ట్" అని చెయ్యి ఊపాడు. నేను అతను కనబడినంత వరకు ఆటోలోంచి తొంగి చూస్తూ చెయ్యి ఊపాను. ఆ దండని జడలో పెట్టుకుందామనుకొన్నా. చివరికి దానిని ఆటోలోనే మరిచిపోయాను.

***

ఆదివారం రాత్రి. పిల్లాడిని దివాన్ మీద పడుకోబెట్టి, వంటిల్లు సర్దుకొని, గదిలోకెళ్ళేసరికి, ఆయన మంచంమీద పడుకొని, నా కోసం ఎదురు చూస్తున్నారు. ఆయన పక్కన కూర్చుని అన్నా, "ఎంత ఆర్భాటం చేసారు. చివరికి ఫోను చెయ్యలేదు. ఇవతలి వాళ్ళంటే నిర్లక్ష్యం. బొత్తిగా లెక్కలేదు. అంతేనా?"


'నీ సందేహాలు తీరుస్తా. కాని ఇలా విరసంగా కాదు. నా మీద పడుకో. నా చేతులతో పని చెప్తూ సరసంగా చెప్తాను" అన్నాడు.

జరిగింది విరసం కాబట్టి విరసంగానే చెప్పండి.

సరే! నేను కావాలనే చెయ్యలేదు. కౌగిలించుకొన్నప్పుడు, ఇంకా కసిగా, బిగుతుగా, కౌగిలించుకోవాలంటే, చేతులు సడలించి, మళ్ళీ గట్టిగా కౌగిలించుకోవాల్సి వస్తుంది. ఈ సడలింపు దానికి చాలా అవసరం. ఆ సడలింపులో, అవతలి వాళ్ళు


గ్యాస్ట్రో ఎలర్ట్!
ఎలాంటి బాధలు లేని ఉదరం మీకు ఎంతో అవసరం
ఈ క్రింది రుగ్మతలతో మీరు బాధపడుతున్నారా?
- ఛాతిలో మంట
- కడుపు నొప్పి
- పచ్చ కామెర్లు
- ఆకలి మందగించడం
- బరువు తగ్గిపోవడం
- మలబద్ధకం
- అతిసారం (డయేరియా)
- బహిర్మార్గంలో నొప్పి

ఉదరం
కాలేయం
కిడ్నీ
పేగు
ప్యాంక్రియాస్



ఆహారం మింగడంలో నొప్పిగా అనిపించినా, వాంతులలో రక్తం కనిపించినా, మలంలో రక్తం పోతున్నా .....

తక్షణమే మీరు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టును సంప్రదించండి

EMERGENCY 24 Hrs SERVICE

ఎన్నో ప్రత్యేకతలు కలిగినది గ్లోబల్ హాస్పిటల్స్
- అధునాతన ఎండోస్కోపీ సౌకర్యాలు
- అత్యాధునిక దయాగ్నొస్టిక్, ఇమేజింగ్ సౌకర్యాలు
- సుశిక్షితులైన స్పెషలిస్టు డాక్టర్లు రోజంతా అందుబాటు

గ్యాస్ట్రో చెకప్‌లో చేసే పరీక్షలు
- పూర్తి రక్తపరీక్ష (సి.బి.పి) • ఇ.ఎస్.ఆర్
- మలపరీక్ష (సాధారణ) • మలపరీక్ష (రక్తం)
- యుజిఐ ఎండోస్కోపీ • అల్ట్రా సౌండ్-అబ్డోమెన్
- లివర్ ఫంక్షన్ టెస్ట్ (ఎల్.ఎఫ్.టి) • నిపుణులతో సంప్రదింపులు

EXCELLENCE THROUGH TEAM WORK

సంప్రదించండి ఫోన్: 23234567

అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలకోసం ప్రత్యేకంగా దేశంలోనే ప్రప్రథమంగా ఏర్పాటైన గ్లోబల్ హాస్పిటల్స్ ఇప్పటికే కాలేయం, మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్సలు ఎన్నో విజయవంతంగా చేసింది.

గుర్తింపు:
ఇ.ఎస్.ఐ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎ.పి. ట్రాన్స్‌కో,
ఎ.పి.జెన్ కో, సి.పి.డి.సి.ఎల్ బి.డి.ఎల్, ఎన్.ఎం.డి.సి

గ్లోబల్ హాస్పిటల్స్


సి.జి.హెచ్.ఎస్, ఆరోగ్య భద్రత, దక్షిణమధ్య రైల్వే,
సింగరేణి కాలరీస్ మరెన్నోప్రముఖ సంస్థలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజి, లివర్ డిసీజస్, రీనల్ డిసీజస్, ల్యాప్రోస్కోపిక్ సర్జరీ, కోలోరెక్టల్ సర్జరీ, ఆంకాలజీ, జాయింట్ రీప్లేస్‌మెంట్ అండ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్
లకడీకాపూల్, హైదరాబాద్ - 500 004 ఫోన్: 040 - 23244444 (10 లైన్లు) ఫ్యాక్స్: 23244455 వెబ్ సైట్: www.theglobalhospital.com

TIME & SPACE

కౌగిలి వదిలేస్తున్నారన్న భావం కలగవచ్చు. ఆ తర్వాత బిగింపులో ఇంకా హాయిని పొందుతారు. అదే నేను ప్లాన్ చేసా.

నీ పుట్టిన రోజున, పొద్దున్నే లేచి షీకాకాయ సబ్బుతో తల రుద్దుకొని నీకు నచ్చిన ప్యాంట్, షర్ట్ వేసుకొని, పొద్దున ఏడుగంటలకల్లా నా పర్సులోని నీ ఫోటో తీసి, రావురో శుభాకాంక్షలు తెలిపాను. కనకదుర్గ తల్లి గుడికెళ్ళి, నీ సౌభాగ్యం కోసం కుంకుమ పూజ చేయించా. నీ కోసం ప్రార్థించా. సాయంకాలం మాచవరంలోని ఆంజనేయస్వామి గుడికెళ్ళి తమలపాకు పూజ చేయించా. ఆ గుడిలో చాలాసేపు కూర్చుని నిన్ను తలచుకొన్నా. సాయంకాలం బజారులో నీకు బహుమతిగా ఓ ఉంగరం తీసుకున్నా.




ఎప్పుడూ చీర, జాకెట్టు, కొనడమేనా, అని ఈసారి బ్రాసరీ కొనాలనిపించింది. ఓ ఎర్ర బ్రాసరీ సెలెక్ట్ చేసి కొన్నాను. ఇంటికి వచ్చి రాత్రి పదిన్నర గంటలకి నీ గురించి, క్రితం ఏడాది, రాత్రి నువ్విచ్చిన శయ్యా సుఖాన్ని గురించి తలచుకొంటూ, క్రితం పుట్టిన రోజుకి కొన్న చీర తీసుకొని, నగ్నంగా పడుకొని ఆ చీర చుట్టుకొన్నా, అలానే నిద్రపోయా.

ఆయన లేచి, సొరుగులోంచి, కుంకుమ పొట్లాం, సింధూరం ఉన్న తమలపాకు తీసి చూపించారు. బీరువాలోంచి, బ్రాసరీ, ఉంగరం తీసి చూపించారు. ప్రతీ రోజు ఫోన్ చెయ్యడం అందరూ చేసే సామాన్య విషయం. ప్రతీ రోజు ఫోను బదులుగా ఒక 40 పేజీల నోట్‌బుక్‌లో నీకు సంబంధించిన విషయాలు, లేదా వస్తువులు రేపిన భావాలు, రాసేవాడిని. ఇదుగో నోట్‌బుక్ అని నోట్‌బుక్ ఇచ్చారు. మొదటిపేజీలో సోమవారం హెడింగ్, దాని కింద ఆమె చెప్పులు, ఫెటిషిజం అని సబ్‌హెడింగ్ ఉన్నాయి. ఈసారి ఆయన నుంచి ఎడబాటు వచ్చినప్పుడు, ఆ బుక్ చదువుదామని పక్కన పెట్టా. ఉంగరం తీసుకొని చూస్తే, చిటికెన వేలుకి కూడా సరిపోలేదు. ఆ ఎర్ర బ్రా ఒక నెంబర్ అండర్ సైజు.

"వేళ్ళ సైజు తెలియక పోయినా ఫరవాలేదు. కాని పెళ్ళాం బ్రా సైజు తెలియకపోతే ఎంత అవమానం! ఎంత సిగ్గు!" అన్నా.

వక్షోజాలకి, కొద్దిగా మీదుగా, ఛాతీపైన అంత అందమైన పుట్టు మచ్చ, ఎంతమందికి ఉంటుంది? అది నీకు మటుకే ప్రత్యేకం. అది వాటికన్నా ఆకర్షణగా ఉండి వాటికే అందం తెస్తుంది. దానిని చూస్తే నాకు పరవశత్వం. దాని మీద ఎన్నిసార్లు ముద్దు పెట్టానో? దాని వ్యాసం 3 మిల్లీ మీటర్లు. సౌందర్యాన్ని అనుభవించడంలో కన్నా, సౌందర్యాన్ని సృష్టించడంలోనూ, పునర్నిర్వచించడంలోనూ, కనుక్కోవడంలోనూ, ఎక్కువ సరసం ఉందని నా అభిప్రాయం. అసలు సిసలు రొమాంటిసిజమ్ ఇదే.

"మీ లాంటి అసలు సిసలు రొమాంటిక్ వ్యక్తులు పెళ్ళి చేసుకోకూడదు. ఏ ఊహ ఊర్వశితోనో, ఏ ఊహ ప్రేయసి తోనో, కాలం గడిపితే, ఆ ఊహల్లో మీకు రెట్టింపు ఆనందం. మీలాంటి వాళ్ళు పెళ్ళి చేసుకుని, భార్యలని ఎందుకు బాధిస్తారు?" అని నే అందుకొన్నా.

ఆయన సీరియస్‌గా మొహం పెట్టి ఒక నిముషం ఆలోచించి "అవును! లలితా! నువ్వు కరెక్టేనేమో" అని అన్నారు.


"మీ బొంద కరెక్ట్. ఇప్పటికే. బుడమేరు పొంగి ప్రవహిస్తోంది తెలుసా" అంటూ నవ్వుతూ జడలోని పూలదండ తీసి ఆయన ఛాతీ కేసి కొట్టా. "కలయికలో పూల దండ జడలో పెట్టుకొని మురుస్తారు మీరు. ఇలా దండ జడలోంచి తీసి, కొట్టి పిలవడంలో గొప్ప సరసం కనబడింది" అంటూ దగ్గరకు వచ్చారు.

"మీ సహవాసంతో, మీ ఆలోచనలు కొన్ని అబ్బాయి లెస్తురూ" అంటూ ఆయన చొక్కా గుండీలు విప్పి, దండ తగిలిన చోట ముద్దు పెట్టుకొన్నా. వారం రోజుల విరహంతో గడిపిన మా శరీరావయవాలకు పని బాగానే తగిలింది.

కాసేపటికి ...

ఆయన నాతో అన్నారు..."ఒక గమ్మత్తు విషయం చెబుతా లలితా! అయితే ఈ సారి మటుకు నా మీద పడుకోవాలి" నేను పడుకొన్నా ఆయన నా వీపు నడుము మొదలైన వాటిని పరామర్శిస్తూ చెప్పారు.

నీకు బహుశా తెలియదు. మీ అమ్మా, నాన్నల పెళ్ళిరోజుకి రెండు రోజుల తర్వాత నువ్వు పుట్టావు. నిన్ను పెళ్ళి రోజు కానుకగా మీ నాన్న ఎక్స్‌పెక్ట్ చేసారు. కాని రెండు రోజుల తేడా వచ్చింది. నీ ఈ పుట్టినరోజు ముందు వచ్చిన వాళ్ళ పెళ్ళిరోజు 25వ పెళ్ళి రోజు. క్రితం సెలవుల్లో నేను వచ్చినప్పుడు మీ నాన్న ఆఫీసు డైరీ మొదటి పేజీ నుంచి వాళ్ళ పెళ్ళి రోజు ఎప్పుడన్నదీ తెలిసింది. నేను మీ నాన్న మార్కెట్ కెళ్ళినప్పుడు పెద్ద వర్షం వచ్చింది. ఒక చోట నిలబడ్డాము. ఆ మాటల్లో వచ్చే సంవత్సరమే మీ పెళ్ళి సిల్వర్ జూబ్లీ అనినే అనగానే ఆయన తెల్లబోయారు. కబుర్లలో తేలిన విషయం. మీ అమ్మా నాన్నలు జంటగా ఏ ఊరూ వెళ్ళలేదు. చాలా పెళ్ళి రోజులు సవ్యంగా జరుపుకోలేదు. ఎప్పుడూ ఏదో సమస్య. ఇంటిలో బంధువులు .. పెళ్ళి అబద్ధం చెప్పి నిన్ను విశాఖపట్నం పంపించడం. వాళ్ళని బెంగుళూరు, ఊటీ పంపించడం జరిగింది. మీ తమ్ముడి సెమిస్టరు ఫీజు తర్వాత నెలలో కట్టాలి. మేము వెళ్ళలేము అంటే, నేను ఆ ట్రిప్‌కి ఫైనాన్స్ కూడా చేసాను. ఇదంతా నా పథకం ప్రకారమే జరిగింది. ఈ మధ్యన మనిద్దరికీ గత మూడు సంవత్సరాలుగా ఎటువంటి ఎడబాటు లేదు. అలాంటి ఎడబాటు, విరహం, తర్వాత వచ్చే కసి కలయికల రుచి మర్చిపోయాం. అది మన జంట పరిస్థితి. ఈ రెండు జంటలకే ఆ పథకం




ఉపయోగపడింది. అయితే ముఖ్యంగా మీ అమ్మా నాన్నల కోసమే ... నీ లాంటి మంచి భార్యకి జన్మనిచ్చిన అత్తా, మామలకు, నే చేసిన సరసోపకారం అన్న పదం కూడా నేను కనిపెట్టిందే. వాళ్ళ రజతోత్సవం రాజాలాగా జరిగిందని అనుకొంటున్నా" అని నవ్వారు.

నాకు సందేహం వచ్చింది. నేను అక్కడున్నప్పుడు అక్క ఫోను చేస్తే అని. తనకి వాళ్ళు తిరుపతి వెళుతున్నాము. వచ్చిం తర్వాత మేమే ఫోను చేస్తాం అని చెప్పించాను. మీ తమ్ముడికి ఎలా చెప్పాలో కూడా హింట్స్ కూడా ఇచ్చాను. వాళ్ళు ఎంబరాస్‌మెంట్ ఫీలవుతారని నీకు చెప్పలేదు. వాళ్ళు చెప్పొద్దన్నారు కూడా. మీ అమ్మ ముందు ట్రిప్‌కి ఒప్పుకోలేదు. మీ నాన్న కష్టపడి ఒప్పించారు.

ఆ రోజు పొద్దున అమ్మా, నాన్న వచ్చినప్పుడు, పెళ్ళి, అక్క గురించి అడిగినప్పుడు తడబాటు... కొన్ని సందర్భాలలో నాన్న చూపులకి అదోరకం మాటలకి, అమ్మ బుగ్గల్లోని సిగ్గులు, ఆమె మోహంలో ఒక విధమైన కళ, నేను ఇప్పుడే గ్రహించగలిగాను.

ఈ లోపల ఆయన చేతివేళ్ళు సధవ పనులు చేయడంతో స'రస'మై పోయాను. భర్త సరసంతో చేసే వెధవ పనులకి సధవ పనులని నేను కనిపెట్టిన పదం. ఏం ఈ మగవాళ్ళైనా పదాలు కనిపెట్టగలిగేది?

ఈసారి కలయికప్పుడు, ఆయన తనకి మరోసారి సైజులు అవమాన భారం పడకుండా జాగ్రత్త వహించారు. ఆ పుట్టు మచ్చ జోలికి అసలు పోలేదు.

***

ఆ రోజు అశాంతి, అసంతృప్తిలతో నిద్రపట్టలేదు. ఈ ఆదివారం రాత్రి మనస్సు సంతృప్తితో పరిపూర్ణమైనా నిద్ర పట్టడం లేదు. మంచం మీద నుంచి లేచి అటూ ఇటూ తిరిగాను.

డల్‌గా జరిగిందనుకొన్న నా పుట్టినరోజు బాగా జరిగింది.

ఈ వారం రోజుల రకరకాల అనుభవాల నుంచి ఒక జ్ఞానోదయం కలిగింది. విశిష్టార్థం లభ్యమైంది.

నేను పుట్టింది ఆయన కోసం. ఆయన చేత అనుభవించబడటం కోసం. ఆయన శరీరంలో ఒక భాగమై పోవడం కోసం. అందుకేనా పుట్టిన రోజు నేను ఎలా గుడుపుకున్నానో ముఖ్యం కాదు. ఆయన దానిని ఎలా జరుపుకున్నారో, ఆనందించారో అన్నది ముఖ్యం.

అందుకే, నా పుట్టిన రోజు ఘనంగా జరిగిందని గర్వంగా చెబుతున్నా.

పిల్లాడిని తీసుకువచ్చి మా మంచం మీద పడుకోబెట్టాను. బలే ముద్దొస్తున్నాడు. వాడి రెండు బుగ్గల మీద ముద్దు పెట్టాను. వాడికి పెట్టే ముద్దులలో వందోవంతు కూడా నాకు పెట్టవు అని అంటారు ఆయన.

శృంగారం, సరసం, వాటిలోని తాత్వికస్థాయి గురించి బోలెడు కబుర్లు చెప్తావు. వాడు నీ ప్రతిరూపంరా! వాడికి పెట్టే ముద్దులన్నీ పరోక్షంగా నీకే పెట్టినట్లే అని తెలియదా? అంటూ నిద్రలో ఉన్న ఆయనని ఉద్దేశించి అన్నాను.

డ్రెస్సింగ్ టేబుల్ మీది ఎర్ర బ్రా కంటపడింది. దాని మెడ స్ట్రాప్స్ కట్ చేసా. వెనక పట్టీలకు రిబ్బన్ ముక్క కట్టా. ఆ బ్రాని వక్షోజాల మీదుగా రిబ్బన్ ముక్కు సహాయంతో కట్టా. ఆయన పక్కలోకి వచ్చి ఆయనని ఆ బ్రాతో తృప్తిగా కౌగిలించి పడుకొన్నా.

చిత్రం! అంతకుముందు నిద్ర బొత్తిగా రాలేదు. ఇప్పుడు ఇలా పడుకోగానే, వెంటనే మంచి నిద్రలోకి జారుకున్నా. ■

## లారా, కళ్ళు తెరు!

బిపాశ తరువాత విపరీతంగా ఎక్స్‌పోజ్ చేసిన నటి లారాదత్త. 'మిస్ యూనివర్స్' అయిన లార, తనలా ఎక్స్‌పోజ్ చేస్తేనే అందరి కన్నా ముందుండొచ్చునని బాలీవుడ్‌లోని నటీమణులందరికీ చెప్పిందట. దీనికి వెంటనే స్పందించే నటి బిపాశ ఒక్కతే అయ్యుంటుంది. ఆవిడే కదా సెక్స్ బాంబ్‌లా శృంగారదృశ్యాల్లో నటించి రాత్రికి రాత్రి హీరోయినైపోయింది! కానీ పాపం, లారకు, అంగాంగప్రదర్శనతో పాటు ప్రతిభ కూడా వుంటేనే రాణించగలిగేది అనే సంగతి ఇంకా తెలిసినట్టు లేదు!

